వార్త

01 Jan 2025 - Page 6

# అలరించిన కార్తీక్ ఫైన్ ఆర్ట్స్ 'సంగం ఫెస్టివల్' నృత్య ప్రదర్శనలు



కార్తీక్ ఫైన్ ఆర్ట్స్ 'సంఘం ఫెస్టివల్' ప్రారంభోత్సవంలో నల్లికుప్పుస్వామిచెట్టి, తదితరులు

**డిసెంబర్ 31 ప్రభాతవార్త :** కార్తీక్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో బాలాదేవి చంద్రశేఖర్ 'సంఘం ఫెస్టివల్' అలరించింది. చెన్నై, మైలాపూర్‌లోని భారతీయ విద్యాభవన్‌లో మంగళవారం ఉదయం మూడు భాగాలుగా 'సంఘం ఫెస్టివల్'ను నిర్వహించారు. అమెరికాకు చెందిన భారతనాట్య విద్వాంసులు బాలాదేవి చంద్రశేఖర్ స్థాపించి, విజేతగా నిలిచిన సంఘం ఫెస్టివల్ కళాత్మక కార్యకలాపాలకు అతీతంగా విస్తృతమైన వనరుల కేంద్రంగా అనేక కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. తంజావూరు హరిహరన్ హేరంబనాథన్ రచించిన తంజావూరు క్వార్టెట్, సోలో థిమాటిక్, గేయరచయితలు సంగీత స్వరకర్త రాజ్‌కుమార్, గోపికా వర్మల ప్రత్యేక కార్యక్రమాలతో సంగం ఫెస్టివల్ కనుల విందుగా సాగాయి. ముందుగా సంగం ఫెస్టివల్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త నల్లికుప్పుస్వామి చెట్టి, నిర్వాహకులు చంద్రశేఖర్, బాలాదేవి చంద్రశేఖర్, రాజకుమార్ జోతి ప్రజ్వనతలో ప్రారంభించారు. అనంతరం సంగం ఫెస్టివల్ ప్రదర్శనలు, ఉపన్యాసాలు, వర్క్‌షాప్‌లు, డిజిటల్ కార్యక్రమాలు ఆసక్తికరంగా సాగాయి. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త నల్లికుప్పుస్వామి చెట్టి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సంగం ఫెస్టివల్ నృత్య కార్యక్రమాలు చూస్తున్నట్లు, అవి ఎంతో ఆకట్టుకున్నట్లు తెలిపారు. తంజావూరుకు చెందిన హరిహరన్ హేరంబనాథన్ కుటుంబానికి చెందినవారు రచించి, ఆలపించిన గేయాలతో, బాలాదేవి చంద్రశేఖర్ శిష్యురాళ్ల నృత్యకార్యాక్రమాలు సంగం ఫెస్టివల్ ద్వారా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రముఖ భరతనాట్య కళాకారిణి బాలాదేవి చంద్రశేఖర్ మాట్లాడుతూ సంగం ఫెస్టివల్ ప్రపంచ స్థాయి భారతీయ శాస్త్రీయ కళాకారులు, దక్షిణాసియా కళలను ప్రోత్సహించడం, సంరక్షించడం, ప్రదర్శించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సంగం ఫెస్టివల్‌లో బాలాదేవి చంద్రశేఖర్ శిష్యులు ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి.